Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, ఆగస్టు 3, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రజ్వల్‌కు జీవితఖైదు

బెంగళూరు: కర్ణాటకలో సంచలనం సృష్టించిన మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులో జేడీఎస్ కీలక నేత హెచ్‌డీ రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్‌కు జీవితఖైదు విధిస్తూ ఎంపీ/ఎమ్మెల్యేల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు చెప్పింది. ప్రజ్వల్‌పై రూ.11.50 లక్షల జరిమానా సైతం కోర్టు విధించింది. ఈ రూ.11.50 లక్షల్లో బాధిత మహిళకు రూ.11.25 లక్షలు చెల్లించాలని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ ఆదేశించారు.



# ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది

**11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదు**

**దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ**

**దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయం**



న్యూ ఢిల్లీ :ఆగష్టు 2 వాయిస్ టుడే : స్వాతంత్ర్య సాధన కోసమే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంగ్లేయులను దేశం నుంచి పారద్రోలి దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ప్రశంసించారు. ఢిల్లీలోజరుగుతున్న కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రెండు చెంప దెబ్బలు కొట్టయినా వక్ర మార్గంలో ఉన్న నేతలను దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్, జెడి, బిజెపి, ఆర్‌జెడి, టిఎంసి, డిఎంకె, అన్నాడిఎంకెతో ఏ పార్టీ అయినా స్వాత్రంత్యం తరువాతే వచ్చాయని తెలియజేశారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో ఓడితే ఇంట్లో కూర్చుంటాయని, ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శలు చేస్తున్నారని, 140 ఏళ్ల క్రితమే ప్రజల స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ కదం తొక్కిందన్నారు. ఆంగ్లేయులను ఓడించి దేశ స్వాతంత్ర్యానికి కాంగ్రెస్ కృషి చేసిందని తెలియజేశారు. దేశం నుంచి తీవ్రవాదులను పారద్రోలేందుకు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కృషి చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశం కోసం మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అమరులయ్యారని ప్రశంసించారు. యుపిఎ 1 సమయంలో సోనియా గాంధీని ప్రధాని కావాలని అందరూ కోరారని, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారన్నారు.



# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

**11 ఏళ్లలో రైతుల కోసం 71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మోదీదే**

**రైతులు ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం**

**కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్**

**కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ**

**టెన్త్ బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు యత్నిస్తా**

**సైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం లభిస్తోంది**

**దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారు**

**ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింతగా కృషి చేస్తా**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**చొప్పదండిలో సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి**

**సంజయ్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన బండి సంజయ్**

చొప్పదండి, ఆగస్టు 02(వాయిస్ టుడే): ఎద్దు ఏడ్చిన వ్యవసాయం. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం,వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికిపైగా

(మిగతా 2వ పేజీలో)



## కామారెడ్డి డిక్లరేషన్‌ను

# తుచతప్పకుండా అమలు చేయాలి

బిజెపి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద బారి ధర్నా

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్



# కాశీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



వారణాసి, ఆగస్టు 2, (వాయిస్ టుడే) కాశీ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సిందూర్' గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ తర్వాత తాను మొదటిసారి కాశీకి వచ్చానని భావోద్వేగంతో అన్నారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది అమాయక పౌరులను దారుణంగా హత్య చేసిన సంఘటనతో నా హృదయం దుఃఖంతో నిండిపోయిందని ప్రధాని మోదీ అన్నారు. "నా కుమార్తెల సిందూరానికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశాను.. మహాదేవ్ ఆశీర్వాదంతో, ఆ ప్రతిజ్ఞను నెరవేర్చాను" అని ప్రధానమంత్రి మోదీ

(మిగతా 2వ పేజీలో)

# హస్తిన యాత్రలో అర్థ శతకం సాధించిన సీఎం రేవంత్‌రెడ్డి

:::బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు






## పార్లమెంట్ సాక్షిగా తప్పుడు లెక్కలు చెప్పడం

# శోచనీయం

రాష్ట్రానికి ఖరీఫ్ 2025కి కేటాయించిన యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లకుపైగా సొమ్మును జమ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ విషయానికొస్తే 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాసి నుండి కిసాన్ ఉత్సవ్ దివస్ లో చేసిన ప్రసంగాన్ని బండి సంజయ్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. కరీంనగర్ జిల్లా విషయానికొస్తే,1 లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో 36 కోట్ల 26 లక్షల 10 వేల రూపాయల కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లో 92 లక్షల 24 వేల రూపాయలను జమ చేయడం గమనార్హం. అనంతరం చొప్పదండిలో అదే వేదికపై జరిగిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో బండి సంజయ్, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, జిల్లా ఉన్నతాధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈరోజు కాశీ విశ్వనాథుడి ప్రసాదంగా కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతులకు అందజేయడం గొప్ప కార్యక్రమం. ఈరోజు దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు వేయడం మామూలు విషయం కాదు. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు. ఇది వరల్డ్ రికార్డు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ.6 వేల సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. తొలిసారి 2019 ఫిబ్రవరిలో 9 కోట్ల 70 లక్షల మందికిపైగా రైతుల ఖాతాలో జమ చేశారు.నాటి నుండి నేటి వరకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధిగమిస్తూ క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి పైసలను జమ చేస్తున్న ఘనత మోదీగారికే దక్కింది. గత ఐదేళ్లలో 19వ విడతలుగా నిధులను చేసినం. ఇప్పటి వరకు ఈ స్కీం కింద 3 లక్షల 69 వేల 561 కోట్లను రైతుల అకౌంట్లో వేశారు. ఇయాళ 20వ విడత కింద మరో 20 వేల 834 కోట్ల రూపాయలను 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నాం.తెలంగాణ విషయానికొస్తే ఈ స్కీం కింద 30 లక్షల 80 వేల మందికిపైగా రైతులు లబ్ది పొందుతున్నారు. గత 19 దఫాలుగా ఒక్క తెలంగాణ రైతాంగానికి 13 వేల 8 కోట్ల 29 లక్షల రూపాయల నగదును వారి ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఈరోజు మరో 620 కోట్ల రూపాయలు జమ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఎన్నికలతో, ఓట్లతో సంబంధం లేకుండా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఠంచన్ గా కోట్లాది మంది రైతుల అకౌంట్లో డబ్బును జమ చేస్తున్న ఘనత మోదీ సర్కార్ దే.రైతుల సంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులు






ఎదురైనా లెక్క చేయకుండా వారికి మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.వ్యవసాయం అంటే దండుగ కాదు... పండుగ అని నిరూపించేందుకు మోదీగారి ప్రభుత్వం నిరంతరం క్రుషి చేస్తోంది. రష్యా ఉక్రెయిన్ యుద్దంతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్దాలు, ఆర్ధిక సంక్షోభాల కారణంగా ఎరువుల ధరలు రెట్టింపు అయ్యాయి. అయినా రైతులపై ఒక్క పైసా అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం అతి తక్కువ ధరకే ఎరువులను సరఫరా చేస్తోంది. మీకు తెలుసు ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున రైతులకు ఆదా అవుతోంది. 5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్ కే 90 వేల రూపాయలు ఆదా అవుతోంది. రెండు సీజన్లు కలుపుకుంటే 1 లక్షా 80 వేలు ఆదా అవుతుంది. కిసాన్ సమ్మాన్ నిధితో కలుపుకుంటే లక్ష 90 వేల దాకా ఆదా అవుతోంది.ఇది గాకుండా మోదీగారి ప్రభుత్వం 11ఏళ్లలో వడ్లు, గోధుమలుసహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసింది. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్ల కొనుగోలు కోసం లక్షన్నర కోట్ల రూపాయలకుపైగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. యూపీఏ హయాంలో క్వింటాలు వడ్లకు కనీస మద్దతు ధర 1310 రూపాయలుంటే, మోదీ పాలనలో నేడు 2300 రూపాయలకుపైగా ఇస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం మోదీ రైతును రాజును కాదు,రారాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోంది.ఢిల్లీలో చాలా మంది ఎంపీలు ఇదే విషయంపై అడుగుతున్నారు.రాబోయే రోజుల్లో పేదలను ఆదుకునేందుకు యత్నిస్తా. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తా. వాస్తవానికి సైకిళ్ల పంపిణీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలే కారణం.స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేకపోవడంతో చదువుకు దూరమైన విద్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని, అందులో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు.ఇంటి నుండి స్కూల్ వరకు నడిచే అవకాశం లేకుండా సైకిళ్లను అందజేస్తున్నట్లు చెప్పారు. సైకిల్ వల్ల సమయం ఆదా అవుతుందని, స్పెషల్ క్లాసులకు ఇబ్బంది లేకుండా హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై మీరంతా తల దించుకుని చదవండి. భవిష్యత్తులో తల ఎత్తుకునేలా ఉద్యోగాలు చేస్తారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని పెంచేందుకు ఎన్ని కష్టాలు పడుతున్నారో గుర్తుకు తెచ్చుకుని కష్టపడి చదవండి. అంబేద్కర్ లాంటి మహనీయుడు పడిన అవమానాలు ఈ ప్రపంచంలోనే ఎవరూ పడలేదు. తినడానికి తిండిలేకపోయినా, సమాజం ఛీదరించుకున్నా, స్కూల్ లో చదవనీయకుండా హేళన చేస్తే, కసితో ఉన్నత చదువులు చదువుకుని అద్భుతమైన భారత రాజ్యాంగాన్ని అందించి మనందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో మీరంతా బాగా చదవాలని కోరుతున్నా అన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్‌ను తుచ తప్పకుండా అమలు చేయాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు డిమాండ్

హైదరాబాద్: ఆగష్టు 2 వాయిస్ టుడే : 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు అనేక హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను తుచ తప్పకుండా అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చెసారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలను మభ్యపెట్టే కాంగ్రెస్ కపట నాటకానికి వ్యతిరేకంగా, బీసీల హక్కుల కోసం శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో జరిగిన బిజెపి ధర్నా లో పాల్గొని ప్రసంగించ్జరు. %వవ% సందర్భంగా రామ చంద్ర రావు మాట్లాడుతూ కామారెడ్డి సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున ప్రకటనలు చేశారు. కానీ బీసీలకు ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారు. బీసీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా కుట్ర చేస్తున్నారు.బీసీ సంక్షేమానికి ఏడాది రూ.20 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆ హామీని పూర్తిగా మరిచిపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బిజెపి ఆ బిల్లుకు భేషరతుగా మద్దతు తెలిపింది. ఆ తర్వాత ఆ బిల్లు అసెంబ్లీలో పాస్ అయింది. అయితే దాదాపు ఐదారు నెలలు గడిచినా ఎటువంటి కార్యాచరణ చేపట్టలేదు. హైకోర్టు మూడు నెలల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ చివాట్లు పెట్టిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ సుకొచ్చింది.243%ఙ%(6) క్లాజ్ ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అయినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు వేస్తోంది.42% బీసీ డిక్లరేషన్ అనే హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా డిక్లరేషన్‌ను విడుదల చేశారు. ఇప్పుడు ఆ బిల్లును అమలు చేయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కేంద్రంపై నెపం మోపడం ఏమిటి? దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.42% బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. కానీ అసలు నిజం ఏమిటంటే... అందులో కేవలం 32 శాతం మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటున్నారు. మిగతా 10 శాతం మాత్రం ఎంఐఎం చెప్పినట్టు, ఓవైసీ సోదరుల ఒత్తిడితో ముస్లింలకు కేటాయించాలని చూస్తున్నారు. మతపరమైన రిజర్వేషన్లను బీసీ రిజర్వేషన్ పేరిట తేవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే... 42% రిజర్వేషన్లలోని ముస్లింలకు కేటాయించిన 10% రిజర్వేషన్లను ఎత్తివేయాలి.బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోదీ గారిని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ బిజెపి. బీసీ కమిషన్‌ను తీసుకొచ్చి, దానికి రాజ్యాంగబద్ధత కల్పించినది కూడా బిజెపియే.కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఐదుగురు ముఖ్యమంత్రులు బీసీలు.1947 నుంచి ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణలో గానీ ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా చేయని పార్టీ కాంగ్రెస్.రాష్ట్రంలోని 9 కార్పొరేషన్‌లకు చైర్మన్లను నియమించగా.. అందుకో కేవలం ఒక్కరే బీసీ కావడం కాంగ్రెస్ వైఖరిని చూపిస్తోంది. కాంగ్రెస్ కేబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులే ఉన్నారు.గత %+ఎవీజ% ఎన్నికల్లో 50 బీసీ డివిజన్లలో 35 డివిజన్లు మజ్లిస్‌కు కేటాయించారు. దీనివల్ల బీసీల హక్కులను కాలరాశారు. ఇప్పుడు బీసీలను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి.బీఆర్ఎస్ హయాంలో ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఎంబీసీల సంక్షేమం కోసం తగిన విధంగా పనిచేయలేదు. సంచార జాతుల సహా అనేక బీసీ కులాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు.బీసీలకు పెద్దపీట వేస్తున్న బిజెపికి బీసీ సమాజం అండగా ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీలను భారతీయ జనతా పార్టీ నుంచి దూరం చేయాలనే కుట్ర చేస్తోంది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే 42% బీసీ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలి. దానికి బిజెపి మద్దతు తెలుపుతుంది. కానీ అందులో 10% ముస్లింలకు రిజర్వేషన్లు కేటాయించడం సరికాదు.దత్తాత్రేయ గారిని గరవర్నర్ గా, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ గారిని రాజ్యసభ సీటు కేటాయించింది. అనేకమంది బీసీలకు ఇతర పదవులు, హోదా కల్పించింది బిజెపి మాత్రమే. మరి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏ పదవులు ఇచ్చింది?కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. అందువల్ల బిజెపిని ప్రశ్నించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు.ఈ మహాధర్నాకు వచ్చిన బీసీలను చూసైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్లు తెరువాలి. స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలి.సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లినా... అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అపాయింట్‌మెంట్ దొరకడంలేదు. అందుకే జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల ధర్నా పేరుతో నాటకమాడుతున్నారు.బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ. అత్యధికంగా బీసీ ఎంపీలు, మంత్రులు బిజెపిలో ఉన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికే బిజెపి విధానాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ముద్ర లోన్లు, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి పథకాలు బీసీల సంక్షేమం కోసం తీసుకురావడం జరిగింది.యూపీఏ హయాంలో కేంద్రంలో చిదంబరం మంత్రి పదవిలో ఉన్నప్పుడు, 2011లో సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల స్థితిగతులపై కులగణన జరిపారు. అయితే ఆ గణాంకాలను ఎందుకు బుట్టదాఖలుచేశారు? ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు?బీసీ రిజర్వేషన్ల విషయమై మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం... మరి కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదు? అక్కడ కూడా మీ ప్రభుత్వమే కదా? కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోంది.బీసీలకు పెద్దపీట వేసి న్యాయం చేసేది బిజెపియే.. రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరుతున్నాం.

# హస్తిన యాత్రలో అర్ధశతకం సాధించిన సీఎం రేవంత్

### ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్ ఆగష్టు 2 : హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధ శతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని – ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని –ఢిల్లీకి పోవడం! మూడో పని – ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు %–% రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు –గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. “ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# పార్లమెంట్ సాక్షిగా తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయం

- రాష్ట్రానికి ఖరీఫ్ 2025కి కేటాయించిన యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



హైదరాబాద్ ఆగష్టు 2 : బీపార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ కి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలోకూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లేఖలో కోరా

# కాశీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ఆయన భగవంతుడు మహాదేవ్ పాదాలకు అంకితం చేశారు. ప్రధానమంత్రి మోదీ చేసిన ఈ వ్యాఖ్య ఉగ్రవాదంపై ఆయన కఠినమైన వైఖరిగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా 20వ విడత పీఎం కిసాన్ నిధులను వారణాసిలో ప్రధాని మోడీ విడుదల చేశారు. సుమారు 9.7 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,500 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లోకి జమ చేశారు. దేశంలోని రైతుల కోసం కేంద్రం తీసుకొచ్చిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రతి సంవత్సరం రైతులకు 6 వేల పెట్టుబడి సాయంగా అందిస్తుంది. దీన్ని మూడు విడతల్లో రూ. 2వేల చొప్పున నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే కేంద్ర ప్రభుత్వం జమ చేస్తోంది. ఇప్పటి వరకు 19 విడతల సాయం అన్నదాతలకు అందించింది.ఆపరేషన్ సిందూర్ తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసికి చేరుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా, వారణాసిలోని సేవాపురిలోని బనౌలి గ్రామంలో రూ.2183.45 కోట్ల విలువైన 52 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. మరి కొన్ని పనులకు శంకుస్థాపన చేశారు. రైతుల ఖాతాల్లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను కూడా ఆయన విడుదల చేశారు. బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆపరేషన్ సింధూరం సైనికుల పరాక్రమానికి నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రూపంలో దేశంలోని 10 కోట్ల మంది రైతు సోదరసోదరీమణుల ఖాతాలకు 21 వేల కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. కాశీ నుండి డబ్బు వెళ్ళినప్పుడు, అది స్వయంచాలకంగా మహాదేవుడి ప్రసాదంగా మారుతుంది” అని మోదీ అన్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చానని ప్రధాని మోదీ అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పుడు 26 మంది అమాయకులను అతి దారుణంగా చంపారన్నారు. ఈ ఘటనతో నా హృదయం బాధతో నిండిపోయిందన్నారు. అప్పుడు బాధిత కుటుంబాలన్నీ ఈ దుఃఖాన్ని భరించే ధైర్యాన్ని ఇవ్వాలని కాశీవిశ్వనాథ్‌ను ప్రార్థిస్తున్నానన్నారు. నా బిడ్డల సిందూర్‌కు ప్రతీకారం తీర్చుకుంటానని, చేసిన వాగ్దానం నెరవేరింది. మహాదేవ్ ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైంది.” అని ప్రధాని తెలిపారు.దురదృష్టవశాత్తు ఆపరేషన్ సిందూర్ విజయం మన దేశంలోని కొంతమందికి కడుపు నొప్పిని కలిగిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం ఉగ్రవాదుల స్థావరాలను నాశనం చేసిందనే వాస్తవాన్ని ఈ కాంగ్రెస్ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ తమాషాగా భావిస్తోంది. వాస్తవం ఏమిటంటే కాంగ్రెస్ ఉగ్రవాదుల పరిస్థితిని చూసి ఏడుస్తోంది. సిందూర్ ఎప్పుడైనా తమాషా కాగలదా? ఎవరైనా సిందూర్‌ను తమాషా అని పిలవగలరా? మనం ఉగ్రవాదులను చంపడానికి వేచి ఉండాలా? ఉగ్రవాదులను చంపడానికి పార్టీలను పిలవాలా? అని ప్రధాని మోదీ ప్రశ్నించారు.మహదేవుడు విశ్వనాథుడి ఆశీస్సులతో కాశీలో నిరంతరాయంగా అభివృద్ధి ప్రవాహం గంగమ్మతో పాటు ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పేరుతో చేసిన ప్రకటనలలో ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. రైతుల కోసం మేము చేసే ఏ ప్రకటనలనైనా నెరవేరుస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ప్రారంభించినప్పుడు, కాంగ్రెస్, ఎస్పీ వంటి అభివృద్ధి వ్యతిరేక పార్టీలు ఇది ఎన్నికల ప్రకటన అని అన్ని రకాల పుకార్లను వ్యాప్తి చేశాయి. నేటికీ ఈ నిరాశావాద వ్యక్తులు అభివృద్ధికి వ్యతిరేకంగా నిరాధారమైన ప్రకటనలు చేస్తున్నారన్నారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిలో ఒక్క విడత కూడా మిస్ కాలేదని ప్రధాని అన్నారు. ఇప్పటి వరకు రూ. 90 వేల కోట్లు ఉత్తర ప్రదేశ్‌కు పంపగా, రూ. 900 కోట్లు కాశీ రైతులకు అందాయన్నారు. మొత్తం రూ. 3.75 లక్షల కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని ప్రధాని మోదీ తెలిపారు.

# ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా మాన్సూన్ స్పెషల్ డ్రైవ్

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

## రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, ఆగస్టు 2 (వాయిస్ టుడే): వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా సమాజాన్ని కూడా ఆరోగ్యవంతంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. గురువారం ఉదయం డివిజన్ పరిధిలోనీ రాజీవ్ గృహకల్ప మరియు పరిసర ప్రాంతలలో ఏ.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ శ్రీకాంత్,టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకట్ రమణ, జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, ఏంటమలజీ ఏఈ తనూజ, వివిధ శాఖల జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రాగం నాగేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లోని చెత్తను వేయకుండా, ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దోమల వృద్ధినీ అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టామని, దోమల నివారణకై ముఖ్యంగా వర్షాకాలంలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే దోమల వృద్ధి పెరిగి వాటి కాటుకు మలేరియా వ్యాధి బారిన పడతారని నాగేందర్ యాదవ్ హెచ్చరించారు. ప్రజలకు మలేరియా పై అవగాహన కల్పించాలంటూ ఆయన అధికారులతో చెప్పారు. మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నేపథ్యంలో స్థానికుల నుండి కార్పోరేటర్ ఫిర్యాదు అందుకున్నారు, జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఆకాతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తద్వారా ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు తెలిపారు. ఆయన తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళవెంకటేశ్వర్లు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, సౌజన్య, సారయ్య గౌడ్, శానిటేషన్ స్టాఫ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## షాపూర్‌నగర్ ( యు పి హెచ్ సి) అభివృద్ధికి ఎమ్మెల్యే వివేకానంద్ తోడ్పాటు అభినందనీయం

### ప్రాథమిక వైద్య సేవల పునరుద్ధరణకు సహకారం అందిస్తాం - ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ( యూ పి హెచ్ సి ) అభివృద్ధి కోసం నేడు వైద్యాధికారి డా. నవనీత , ( ఎం పి హెచ్ డబ్ల్యూ ఎఫ్ ) మరియు ( ఏఎన్ఎం) సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు, ఆధునీకరణ అవసరాలను ఆమె వివరించారు. గతంలో పానీం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సహాయపడ్డారని ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అవి పాక్షికంగా ధ్వంసమై మరమ్మతులకు అవసరం ఏర్పడిందని తెలిపారు. విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఎమ్మెల్యే , ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, అవసరమైన మౌలిక వసతుల పునరుద్ధరణకు తగిన సహాకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఆసుపత్రి సేవలు మరింత మెరుగవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు



## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్‌లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ హాజరై పట్టాలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కంచర్ల సోమిరెడ్డి, పిల్లి నాగరాజు, గుడి మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూలం సంతకు విశేష ఆదరణ



నాచారం జూలై 02(వాయిస్ టుడే): గ్రామభారతీ, సిఎస్ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 14వ మూలం సంతకు విశేష ఆదరణ లభించింది. తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రైతులు, చేతి వృత్తుల వారు పాల్గొని దాదాపు 60కి పైగా స్టాల్స్ను ఏర్పాటు చేశారు. వ్యవసాయ, గోఆధారిత ఉత్పత్తులు, విత్తనాలతో తయారు చేసిన రాఖీలు, మట్టి గణపతి ప్రతిమలను ఈ సంతలో ప్రత్యేకంగా విక్రయించారు. సంత ప్రారంభోత్సవంలో వక్తలు మాట్లాడుతూ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఈ మూలం సంతను ప్రజలందరూ ఆదరించాలన్నారు. ప్రకృతి ఆరోగ్యం కోసం అనేక రకాలైన ఉత్పత్తులను నగర వాసులకు రైతులు నేరుగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. మూలం సంత నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గోసేవా ప్రాంత ప్రముఖ్ వెంకట నివాస్, రాష్ట్ర గోసేవా ప్రశిక్షణ్ ప్రముఖ్ శ్రీనివాస్, క్షేత్ర సేవా ప్రముఖ్ ఆకుతోట రామారావు, గ్రామ భారతీ ఉపాధ్యక్షులు ఉట్కూరి లింగం, గ్రామ భారతీ సలహాదారు ఎం. విశ్వామిత్ర. పి. కరుణాకర్, సీఎస్ఆర్ ఫౌండర్ మర్రి కృష్ణ, మూలం సంత నిర్వాహకులు బొమ్మకంటి వెంకటేష్, బేగంపేట్ మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## హన్మంతన్న భరోసా

కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని ( ఆర్ ఎన్ జి) సుప్ర అవెన్యూ వాసులు మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృషిటికి రాగ సనుకూలంగా స్పందించి సదురు కమీషనర్ అధికారులతో మాట్లాడి త్వరలో పూర్తి చేయాలనీ తెలిపారు . ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు మరియు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. చర్చ్ గాగిల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజు మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

నాచారం జూలై 02(వాయిస్ టుడే):విద్యార్థి దశ నుంచే విద్యాబుద్ధులతో పాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. నాచారం ఇందిర పాఠశాలలో విద్యార్థులకు ఇన్వెస్టిట్యూర్ సేర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి, నాచారం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు వెంకటయ్య, మైబెల్లి లు పాల్గొన్నారు. విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ వారికి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బ్యాడ్జెస్ ను వారు అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని వారి వారి బాధ్యతలను వారు నిర్వర్తించాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మంచి చదువులు చదివి బాధ్యతాయుతంగా భవిష్యత్తులో సమాజానికి మేలు చేసే విధంగా ప్రతీ విద్యార్థి పాటు పడాల్సిందిగా తెలిపారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా తీసుకున్న పాఠశాల నిర్ణయాన్ని ఆయన అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ షాహనాజ్ బేగం, మాట్లాడుతూ చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అభిరుచిగా అలవరచుకోవాలని విద్యార్థులు క్రమశిక్షణతో తమకు ఇచ్చినటువంటి బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ అన్వర్, అప్సర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



## అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారామే నా ధ్యేయం

### - ఎమ్మెల్యే కె. పి. వివేకానంద

కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కలిసేందుకు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులకు తన క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ స్వయంగా వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే తాము జరుపుకునే శుభకార్యక్రమాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం నుండి వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట సంజీవిని

### ఎమ్మెల్యే కే.పి.వివేకానంద



కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 129 సూరారం డివిజన్ నెహ్రూ నగర కు చెందిన మహమ్మద్ ఉజైర్ రూ. 2లక్షలు మరియు సంజయ్ గాంధీ నగర్ కు చెందిన మహేష్ కుమార్ పట్నాయక్ రూ. 1 లక్ష విలువగల ( ఎల్ ఓ సి ) చెక్కులను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద చొరవతో (సీఎంర్ఫ్) నిధుల ద్వారా మంజూరు చేయించి స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు (సీఎంర్ఫ్) ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సిద్ధికి, ప్రభుదాస్, రవి పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్లోకోటి రూపాయల నిధులతో శివరేజ్ లైన్ పనులను ప్రారంభం

## - మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఎంపీ,ఎమ్మెల్యే తో కార్పొరేటర్ సంయుక్తంగా కలిసి అభివృద్ధి పనులను శనివారం రోజు ప్రారంభించారు.ఇందులో భాగంగా రామంతాపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయి నగర్, సత్యా నగర్, రామ్ శంకర్ నగర్‌లలో శివరేజ్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని, కోటి రూపాయల నిధులతో శివరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. తమ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా శివరేజ్ లైన్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామంతపూర్ బాగాయత్ ప్రాంత ప్రజలు, ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి గారి కృషి ఎంతో ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ,ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయనీ, వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బోసాని పవన్ ,ముత్తినేని జగదీష్, రేవు నరసింహ, సంతోష్ గుప్తా, కుమార్ స్వామి, నారాయణదాసు, వేముల తిరుపతయ్య, పడిగం నాగేష్, అల్లాడి నిరంజన్, కల్మకల లింగం, బద్రీనాథ్, ఇలిటం నరసింహారెడ్డి, తమ్మలి రవి, పత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 3 ఆగష్టు 2025



జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడాలో టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి సమస్యలు తెలుసుకుంటున్న మాగంటి వజ్రనాథ్...రహేమత్ నగర్ కార్యకర్తలతో కలిసి chai pe చర్చ కార్యక్రమం నిర్వహించిన మాగంటి వజ్రనాథ్. . వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు దివంగత మాగంటి గోపీనాథ్‌ను మంచి నాయకుడు మనలో లేరు. ప్రజలకి సంక్షేమ పథ కాలు అందరికి అడిగి మరి తెలుసుకునే నాయుడు అందరి మనుసులో ఉంటారని తెలిపారు.... జూబ్లీహిల్స్ ప్రజలు చాలా గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు... అధిష్టానం జూబ్లీహిల్స్ సీటు నాకు కేటాయిస్తే నేను కూడా ప్రజల్లో ఉండి వాళ్ళ సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు.

## వృద్ధుడి అదృశ్యం...



సికింద్రాబాద్, ఆగస్టు 02 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటి నుంచి బయకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ లింగరాజు తెలిపిన వివరాల ప్రకారం తార్నాకలోని విజయపురి కాలనీకి చెందిన పీ. సోమయ్య(65) గత నెల 27న రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లాడనీ, మళ్లీ తిరిగి రాకపోవడంతో అతని కుటుంబసభ్యులు తమకు తెలిసిన వారిని, బంధువులను వాకబు చేసినా ఫలితం కనిపించలేదనీ, దీంతో వృద్ధుడి కుమారుడు రమేష్ లాలాగూడ పోలీసే స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రభుత్వ స్కూల్, కాలేజి భవనాల నిధులు మంజూరు చేయించాలి

**ప్రజల పక్షాన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పద్మారావు గౌడ్ వినతి**

**అర్హులందరికీ కొత్త కార్డులు మంజూరు**

**సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్**




సికింద్రాబాద్, ఆగస్టు 02 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను స్వాగతిస్తున్నామని, అయితే అర్హులందరికీ కొత్త కార్డులను అందించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సితాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో కొత్త రేషన్ కార్డుల జారీ ని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు 8 వేల మంది కొత్త రేషన్ కార్డుల కై దరఖాస్తు చేయగా ప్రస్తుతం 1803 మందికి కొత్త కార్డులు జారీ చేస్తున్నారని, జీవనోపాధికి కారు డ్రైవింగ్ చేసే వారి పేర్లను తొలగించరాదని, అర్హులందరికీ కార్డులు జారీ చేయాలని పద్మారావు గౌడ్ కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గ అర్హులకు కొత్త కార్డులు లభించేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సితాఫలమండీ లో తమ నిరంతర శ్రమ కారణంగా ప్రభుత్వ హై స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లు ఏర్పాటయ్యాయని, రూ. 29.75 కోట్ల ఖర్చుతో కొత్త భవనాల నిర్మాణానికి అనుమతులు సాధించి నప్పటికీ , నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచి పోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీ లో నిధుల మంజురుకై ప్రకటించారని, కొత్త భవనాల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్, కాలేజి భవనాల నిధులు మంజూరు చేయించాలని సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల పక్షాన ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ అందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన్, అధికారులతో పాటు కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేత రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



## తెలంగాణలో ఉన్న 26 ఉప కులాలను బీసీలుగా గుర్తించాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్ పల్లిబీ ఆగష్టు2(వాయిస్ టుడే) టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను ఖైరతాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 26 ఉప కులాలను బీసీలుగా గుర్తించాలని ఈ విషయం ప్రభుత్వం, మరియు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని రమేష్ నిరంజన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేంద్ర పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం సంఘటితంగా పోరాడాలి

### తెలంగాణ జన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో వి.హనుమంతరావు పిలుపు



సికింద్రాబాద్, ఆగస్టు 02 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీలందరూ సంఘటితంగా పోరాటం చేయడమే ఏకైక మార్గమని మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు అన్నారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్ నెరవేరే అవకాశం ఇప్పుడు దగ్గర్లో ఉందని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని అడ్డుకుంటోందని ఆరోపించారు. బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై, ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ 'తొండి సంజయ్'లా మాట్లాడుతున్నాడని తీవ్ర విమర్శలు చేశారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ పార్టీ అగ్రవర్ణాల పార్టీ అని ఆరోపించారు. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాస్ సురేష్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దుతు ఇవ్వకుండా మోసం చేస్తున్నది పార్లమెంట్ సమావేశం లో బిల్లు ను ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశం లలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను ప్రవేశ పెట్టి చట్టం చేసి తమిళ్ నాడు తరహా లో రాజ్యాంగం లో 9%ష్ట్ర% షెడ్యూల్ చేర్చి బీసీ లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఈ సమావేశం లో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్, బీసీ సంఘాల నేతలు గణేష్ చారి, లక్ష్మణ్ యాదవ్, బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివ గౌడ్, మద్దెల సంతోష్ ముదిరాజ్

శివ ముదిరాజ్, జర్జీ రెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్ తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్, ధర్మార్జున్, బైరి రమేష్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య, బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్, రైతు విభాగం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధార సత్యం, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జావేద్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ పాల్గొన్నారు.

## సనాతన ధర్మానికి నిలువుటద్దంగా నిలిచిన చారిత్రాత్మక చిత్రం హరిహర వీరమల్లు

**జనసేన కూకట్ పల్లి ఇన్చార్జి ప్రేమ్ కుమార్**



కూకట్‌పల్లి, ఆగష్టు 2(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్రంలోని నేటి విద్యార్థినీ, విద్యార్థులకు మన సనాతన ధర్మం చరిత్ర మరియు వాటి విలువలు తెలిసేలా తీయబడిన చిత్రం హరిహర వీరమల్లు. స్థానిక బాలానగర్ విమల్ థియేటర్ లో ఈ చిత్ర ప్రదర్శన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించారు. ఈ మేరకు ప్రదర్శనకు ముందు విద్యార్థినీ, విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన కూకట్ పల్లి ఇన్చార్జి ప్రేమ్ కుమార్ మరియు హరిహర వీరమల్లు ప్రొడ్యూసర్ ఏఎం రత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, గడ్డం నాగరాజు, కలిగినీడి ప్రసాద్, సలాది శంకర్, సునీల్ అడబాల షణ్ముఖ్, పోలిబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, ఆత్మూరి మోహన్, పులగం సుబ్బు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## పింగళి వెంకయ్యకి భారతరత్న ప్రకటించాలి

**పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే హెచ్ ఎస్ జగదాంబ**

సికింద్రాబాద్, ఆగస్ట్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): పింగళి వెంకయ్య కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలనీ, జెండా పుట్టినరోజు ను జాతీయ పర్వదినముగా ప్రకటించాలని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ స్మారక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే హెచ్ ఎస్ జగదాంబ కోరారు. శనివారం రాంనగర్ లోని ప్రధాన కార్యాలయంలో ట్రస్ట్, స్మారక సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ కోడూరు శ్యామల రావు అధ్యక్షతన పింగళి వెంకయ్య 147 వ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదంబ మాట్లాడుతూ పింగళి వెంకయ్య ఆశయాలు మనమందరం కలిసి ముందుకు తీసుకువెళ్లాలనీ, అందరం కలిసి మెలిసి కులమత బేధాలు లేకుండా జీవించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ బంగారు ప్రశాంత్, సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షుడు సాయి కృష్ణ యాదవ్, కౌండిన్య ప్రసాద్, కొండపల్లి మాధవ్, లక్ష్మణ్ బిజెపి డివిజన్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# బీసీలకు అన్యాయం చేస్తే బిజెపి పార్టీ తరపున సహించబోం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...

సికింద్రాబాద్, ఆగస్టు 02 (వాయిస్ టుడే ప్రతినిధి): 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం కల్పించి కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని తమ పార్టీ బిజెపి తరపున సహించబోమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉద్ఘటించారు. శనివారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బిజెపి, ఓబిసి మోర్చా తెలంగాణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు హాజరైన పలువురు బీజేపీ పార్టీ ముఖ్య అతిథులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు హాజరై మాట్లాడారు. ఈ రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించి పూర్తి స్థాయిలో బీసీలకు మాత్రమే 42శాతంరిజర్వేషన్లు అమలుపరిచి, న్యాయం చేకూర్చాలని, అందుకు బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ బీసీలపై కాంగ్రెస్ పార్టీ కపట నాటకం ఆపాలని విమర్శించారు. ఈ సందర్భంగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ముస్లింలకు వ్యతిరేకం కాదని, మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్ నుండి ముస్లింలకు 10 శాతం తీసివేస్తే బీసీలకు 32 శాతమే రిజర్వేషన్ ఉంటుందన్నారు. తద్వారా బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బీసీల పట్ల నిర్వహించిన సర్వే, సమగ్ర నివేదిక కూడా సరిగ్గా లేదన్నారు. బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఉండాలని బిజెపి కోరు కుంటుందన్నారు.

అందుకు ఈ రిజర్వేషన్ నుండి 10 శాతం ఉన్న ముస్లింలను పూర్తిగా తొలగించి, పూర్తి స్థాయిలో అమలు పరచాలని బిజెపి అందుకు కట్టుబడి ఉందన్నారు. బీసీలకు సామాజిక న్యాయం ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలోనే జరుగుతుందన్నారు. ప్రధాని మోడీని కన్వర్టెడ్ బీసీ అనే వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయికి మించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఒక్కసారి కూడ తమ అధికార హయం లో బీసీ ముఖ్యమంత్రి ,బీసీ ప్రధాని చేయని కాంగ్రెస్ పార్టీకి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు అందుకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామన్న హామీ ఇచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారు డిక్లరేషన్ల పేరిట అనేక హామీలు ఇచ్చారు. రేవంత్ రెడ్డి ని అర్థం చేయలేక చేసుకోలేకపోయామని, మోసపోయామని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఆర్టికల్ 340 కమిషన్ ఎంక్వయిరీ 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్లాలన్నారు. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలన్నారు. ఆత్మ శుద్ధి ఉంటే మంత్రివర్గంలో బీసీలకు ఏమిచ్చారో..ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు ముసుగులో 42 శాతం రిజర్వేషన్లు ముస్లింలు చేర్చడం దుర్మార్గమని ఫైర్ అయ్యారు. ఎన్నికల హామీలో కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకు మాత్రమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తమపై విమర్శించే స్థాయిలో రాళ్లు వేయడం కాదు, విద్యార్థుల హాస్టల్ లోనీ భోజనంలో రాళ్లు వస్తున్నాయని వాటి మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటి మీద దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పేరు మీద పెద్ద మోసం చేస్తున్నారని వాపోయారు. బీసీల 42 శాతం బీసీ రిజర్వేషన్ల వాగ్దానం అమలు ఎక్కడుందని విమర్శించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలకు మరింత తోడ్పాటు అందించాలి

## వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

## రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 37 డే కేర్ సెంటర్ల ఏర్పాటు



హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సేవలకు ప్రభుత్వం మరింత తోడ్పాటు అందించాలని కోరుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హనుమకొండ రెడ్ క్రాస్ సందర్శించే విధంగా ప్రయత్నం చేస్తానని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 37 డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో హనుమకొండలో రాష్ట్రంలో మొట్ట మొదటిగా ఈ సెంటర్ ప్రారంభమవడం గర్వకారణమని తెలిపారు. రెడ్ క్రాస్ రక్తదానం, ఇతర సేవలకు రాష్ట్రంలో తొలి స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రిబ్బన్ కట్ చేసి వృద్ధులతో సంభాషించిన ఎమ్మెల్యే తరువాత తలసీమియా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచితంగా డాక్టర్ల సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యం అందిస్తామన్నారు. వృద్ధులు సమయం విలువైనదిగా గడిపే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు ఘన స్వాగతం పలికి పూలమొక్క అందజేసి షీల్డ్ అందించి సత్కరించారు. కార్యక్రమం అనంతరం వృద్ధులకు చేనేత కళాకారులు తయారు చేసిన టవెల్స్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. ఎం. శేషుమాధవ్, బిల్ల రమణ రెడ్డి, మహిళా శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, డిఆర్‌డిఓ పీ.డి. యం. శ్రీను, హనుమకొండ %ణవీ ఔూ% ఎ. అప్పయ్య, %ఖఖ జుజ% సభ్యులు %ఖ%. అనిత రెడ్డి, వృద్ధులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ నియామకం

కూకట్‌పల్లి, ఆగష్టు 2(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ నియామకమైన ఆయనను శనివారం వేల్పుల శ్రీనివాస్ పటేల్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన జవహర్ నగర్ కీసర మండల మున్నురుకాపు సంఘాలు కార్యక్రమంలో రాష్ట్ర పదాదికారు కర్రీ వెంకటేశ్వర్లు పటేల్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, ఆకుల సత్యనారాయణ పటేల్, బాశెట్టి నర్సింగరావు పటేల్ తదితరులు పాల్గొన్ని శుభాకాంక్షలు తెలిపారు

## ముగ్గురు మావోయిస్టులు అరెస్ట్

చర్ల: ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా కేరలపాల్ పోలీసు స్టేషన్ పరిధిలో గోగొండ అటవీ ప్రాంతంలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని మందుపాతరలను అమరుస్తున్న ముగ్గురు మావోయిస్టులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ వారిని పోడియం నంద, హెమ్లా జోగా, హెమ్లా గంగలుగా గుర్తించారు. వీరు మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యులుగా పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ వారి వద్ద నుంచి మూడు టిఫిన్ బాంబులు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం అరెస్టు చేసిన వీరిని జిల్లా న్యాయస్థానంలో హాజరు పరిచారు.



## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు.. మరో ఇద్దరు నిందితులను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు నిందితులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఏ3.. విశాఖ సృష్టి కేంద్రం మేనేజర్ కల్యాణి, ఏ6.. ధనశ్రీ సంతోషి(అస్సాం)ను కస్టడీలోకి తీసుకున్నారు. ఉత్తర మండల డీసీపీ కార్యాలయానికి వారిని తరలించారు. ఇద్దరినీ 5 రోజుల కస్టడీకి ఇటీవల సికింద్రాబాద్ సివిల్ కోర్టు అనుమతించింది. వీరిని సరోగసీ వ్యవహారంలో పోలీసులు మరింత లోతుగా విచారించనున్నారు. అంతకుముందు ఈ ఇద్దరికి సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో సరోగసీ పేరుతో పలువురు దంపతులను మోసం చేసి డబ్బులు దండుకున్నారు. ఏజెంట్ల సాయంతో అస్సాంకు చెందిన మహిళల నుంచి పిల్లలను కొనుగోలు చేసి తీసుకొచ్చి దంపతులకు వారి బిడ్డగా అప్పగించారు. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా వీర్యం, అండాలు సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారు.

## రకిలో శిశువు జననం.. ప్రాణాలు నిలిపేందుకు ప్రయత్నం



ఆదిలాబాద్: ఆదిలాబాద్ వైద్య విభాగం: కేవలం 500 గ్రాముల బరువుతో జన్మించిన శిశువు ప్రాణాలు కాపాడటానికి రిమ్స్ వైద్యులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.. ఇప్పటికే మూడు రోజులుగా చికిత్స అందిస్తున్నారు. వివరాలు ఇలా.. ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బుధవారం మధ్యాహ్నం శాంతినగర్‌కు చెందిన ఓ గర్భిణికి ముందస్తుగా ఆరు నెలలకే ప్రసవమైంది. ఆడ శిశువు కేవలం అర కిలో బరువు ఉండటంతో రిమ్స్ ఎస్ఎన్‌సీయూ(స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్)కి రిఫర్ చేశారు. ఆ విభాగ బాధ్యుడు డాక్టర్ అనంత్‌రాం ఆధ్వర్యంలో మూడు రోజులుగా ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఇలా అతి తక్కువ బరువుతో ముందస్తుగా జన్మించిన శిశువులు బతకడం అరుదని ఆయన పేర్కొన్నారు. ఈ శిశువు ఇప్పటివరకు బతికి ఉండటం అదృష్టమన్నారు. ప్రాణాలు నిలపడానికి తాము శాయశక్తులా కృషిచేస్తున్నామని వెల్లడించారు.



## రూ.51 లక్షల ప్యాకేజీతో నవోదయ విద్యార్థినికి కొలువు

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2022లో 12వ తరగతి పూర్తి చేసిన రవీన మైక్రోసాఫ్ట్ సంస్థలో ఉద్యోగానికి ఎంపికైనట్టు ప్రిన్సిపల్ రేపాల కృష్ణ తెలిపారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ముడిమడుగు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు బదావత్ ప్రభాకర్-వనిత దంపతుల కుమార్తె రవీన 6వ తరగతిలో నవోదయలో ప్రవేశం పొంది 12వ తరగతి వరకు అక్కడే చదివి ఉత్తీర్ణురాలైందన్నారు. 2022లో అలహాబాద్ ఐఐటీలో ప్రవేశం పొందిందన్నారు. తాజాగా అక్కడ నిర్వహించిన ప్రాంగణ నియామకంలో మైక్రోసాఫ్ట్ సంస్థలో సంవత్సరానికి రూ. 51 లక్షల వేతనంతో ఉద్యోగం సాధించడం పట్ల ఆమెను పలువురు అభినందించారు.

## ఫోన్ నంబర్‌ను ప్రేయసి బ్లాక్ చేసిందని యువకుడి ఆత్మహత్య



మోతె: ఐదేళ్లుగా ప్రేమించుకుని.. ఆ తర్వాత ప్రేయసి పక్కన పెట్టడంతో తీవ్ర మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం బోడబండ్లగూడెంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఓ యువతితో ఏపూరి ప్రవీణ్(28) ఐదేళ్లుగా ప్రేమాయణం సాగిస్తున్నాడు. ఇటీవల ప్రవీణ్ ఫోన్ నంబరును ఆమె బ్లాక్‌లో పెట్టడం, వేరే వ్యక్తితో తరచూ మాట్లాడుతున్నారు. ఈ విషయం తెలియటంతో ప్రవీణ్ మనస్తాపంతో బుధవారం సాయంత్రం బోడబండ్లగూడెంలోని తన ఇంట్లో గడ్డి మందు తాగి అపస్మారకస్థితికి చేరాడు. చుట్టుపక్కలవారు గమనించి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రవీణ్ గురువారం రాత్రి మృతిచెందాడు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

## యురాలితో భర్త.. దేహశుద్ధి చేసిన భార్య

హైదరాబాద్: భార్యకు తెలియకుండా మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తి అడ్డంగా దొరికిపోయాడు. ప్రియురాలితో ఉన్న భర్తకు భార్య దేహశుద్ధి చేసింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా నార్సింగి పీఎస్ పరిధిలోని గంధంగూడలో చోటుచేసుకుంది. భర్త వేణుకుమార్ తన ప్రియురాలితో ఉన్నట్లు భార్యకు సమాచారం వచ్చింది. వెంటనే బంధువులతో కలిసి గంధంగూడకు వెళ్లిన భార్య.. భర్త, అతడి ప్రియురాలికి దేహశుద్ధి చేసి నార్సింగి పోలీసులకు అప్పగించింది. తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరుతోంది.

# దేవాదుల పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలి

## ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టుగా దేవాదులను గుర్తించాలి

## ప్యాకేజి 6 పనులను తక్షణమే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలి

## ప్యాకేజి 6ద్వారా 4నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు

## మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా 3వ దశ 6వ ప్యాకేజీలో సవరించిన పనులను ఆమోధించి పనులను వెంటనే చేపట్టాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రితో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల 3వ దశ 6వ ప్యాకేజీ ద్వారా చేపట్టే పనుల వలన స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేట, పాలకుర్తి, తుంగతుర్తి నియోజకవర్గాలలో దాదాపు 78వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. కానీ వివిధ కారణాల వల్ల పనులలో జాప్యం జరగడంతో ఈ ప్రాంతాలకు సాగు నీరు అందడం లేదని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టులోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ కోరారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్ట్ గా దేవాదుల ప్రాజెక్టును గుర్తించి 6వ ప్యాకేజీ పనులను తక్షిణమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి కడియం విజ్ఞప్తి చేశారు. ఉప్పుగల్ రిజర్వాయర్ నుండి ప్రారంభం అయ్యే ఈ పనులు దంస చెరువును మరియు జఫర్ గడ్ పెద్ద చెరువును నింపడంతో పాటు జఫర్ గడ్ మండలంలో 10వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. జఫర్ గడ్ తో పాటు పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు 40వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. వీటితో పాటు నెల్లూట్ల చెక్ డ్యామ్, లోతు వాగుపైన ఆనకట్ట, ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్ లో పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు పామునూరు దగ్గర బంజరు మాటు, ఆకేరు వాగు పైన కొనాయిచలం మరియు తిడుగు గ్రామాల వద్ద చెక్ డ్యామ్ ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులకు ఈ ఫైల్స్ అన్నింటిని త్వరితగతిన ప్రాసెస్ చేసి పరిపాలన అనుమతి కొరకు పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఆగస్టు 4న ఓపెన్ ప్లాట్ల వేలం

## రాజీవ్ స్వగృహ ఎండీ గౌతమ్

హైదరాబాద్: నగరంలోని బండ్లగూడ, నాగోల్‌లో ఖాళీగా ఉన్న రాజీవ్ స్వగృహ ఫ్లాట్లలో 401 ఫ్లాట్లను కేటాయించారు. ఇంకా మిగిలిన సింగిల్, డబల్ బెడ్ రూం ఫ్లాట్ల కోసం ఈనెల 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని రాజీవ్ స్వగృహ ఎండీ గౌతమ్ తెలిపారు. ఫ్లాట్ల కేటాయింపు ద్వారా రూ.78 కోట్ల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. బండ్లగూడలో కొన్నేళ్ల క్రితం 2,746 ఫ్లాట్లు నిర్మించగా.. అందులో 159 మిగిలాయి. వాటిని అమ్మేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ.. ఫలించలేదు. బండ్లగూడలోని 159, పోచారంలోని 600 ఫ్లాట్లను నో లాస్.. నో ప్రాఫిట్ విధానంలో అమ్మేందుకు జులై 4న ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. దరఖాస్తులు స్వీకరించి ఒకే దరఖాస్తు వచ్చిన వారికి నేరుగా కేటాయించగా.. ఎక్కువ దరఖాస్తులు వచ్చిన ఫ్లాట్లను లాటరీ ద్వారా కేటాయించారు. ఈనెల 4వ తేదీ నుంచి ఓపెన్ ప్లాట్ల వేలం నిర్వహించనున్నట్లు గౌతమ్ వెల్లడించారు. 4న రంగారెడ్డి జిల్లా కుర్మగూడలో 20 ప్లాట్లు, 6న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బహదూర్‌పల్లిలో 69, రంగారెడ్డి జిల్లా తొర్రూరులో 100 ప్లాట్లు వేలం ద్వారా విక్రయించనున్నట్లు వెల్లడించారు.

# ఆపరేషన్ సింధూర్ గురించి ట్రంప్ వ్యాఖ్యలపై దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలి

## విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 2: ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పాకిస్తాన్ యుద్ధ విరమణ విషయంలో పదేపదే యుద్ధం నేనే ఆపేనంటున్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

సిపిఎం జిల్లా వర్క్ షాప్ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పాకిస్తాన్ యుద్ధం నేనే ఆపేనని పదేపదే చెబుతున్నప్పటికీ అది అబద్ధమని రెండు దేశాల మధ్య సమస్యను మేమే పరిష్కరించుకుంటామని అమెరికా జోక్యం తగదని చెప్పడానికి ప్రధాని మోడీకి నోరు రావట్లేదని ఆయన విమర్శించారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు కూడా ట్రంప్ జోక్యం ఉందా లేదా అనే ప్రశ్నకు మోడీ సమాధానం చెప్పకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. ఇటీవల భారత్ పై సునా?లు విధిస్తామని చెప్పినప్పటికీ అమెరికా విషయంలో నోరు మెదపడం లేదని మరోవైపు బ్రిటన్ కూడా వాణిజ్య ఒప్పందం పేరుతో సుంకాళి విధిస్తుంటే మాట్లాడడం లేదని ఆరోపించారు. భారత వ్యవసాయ రంగాన్ని అమెరికాకు అప్పచెప్పే చీకటి ఒప్పందానికి మోడీ ట్రంప్‌తో స్నేహబంధం కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు.

మైనార్టీల మీద కక్ష సాధింపుకే బీహార్ లో ఓటర్ల రివిజన్ ప్రక్రియ ముందుకు తీసుకొచ్చారని కేవలం ఇది. బీహార్‌కు మాత్రమే పరిమితం కాదని అన్ని రాష్ట్రాల్లో జరిగే ప్రమాదం ఉందనీ అన్నారు. ఓటర్ల రివిజన్ ఉపయోగించి ముస్లింలను తగ్గించాలని చూసిందనీ విమర్శించారు. ఓటర్ల రివిజన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనను పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. పహల్గాం దాడులను బిజెపి రాజకీయాల కోసం వాడుకుందనీ, దేశంలో ప్రతి అంశాన్ని మతకోణంలో చూస్తున్నారని ప్రజల మధ్య మత వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. చరిత్రను వక్రీకరించి చరిత్రలో దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను హిందూ ముస్లిం పోరాటాలుగా చిత్రీకరించడం, చరిత్రను కూడా ఉత్పత్తి సంబంధాలు ఆధారంగా కాకుండా మతాల పేరుతో విశ్లేషిస్తున్నారని ఆరోపించారు. జాతీయ మీడియా బిజెపి భజన చేస్తున్నదాని అసలు విషయాలను కప్పిపెడుతుందనీ, మీడియా పూర్తిగా కార్పొరేట్ల కబంధ హస్తాల్లో ఉందని ఆరోపించారు. ఆపరేషన్ సింధూర్ పై గురించి మోడీ దగ్గర సమాధానం లేదనీ, పార్లమెంట్లో చర్చ జరగాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి లబ్ధిదారులకు చేరట్లేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందడం లేదనీ రాజకీయ పార్టీ నాయకులు చెప్పినవారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సరైనది కాదనీ అన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ నుండి పైన ఐదు పంచాయతీలు కలపాలి.



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. అయోధ్యలో రాముడి కాదు భద్రాచలం రామాలయం అభివృద్ధి కూడా చూడాలనీ ఎద్దేవా చేశారు. భద్రాద్రి రాముడి పై వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్మిస్తే భద్రాచలం మునగాక తప్పదనీ దీని రక్షించాల్సిన బాధ్యత ఉందనీ అన్నారు. పోలవరం ఇపుడున్న డిజైన్ ప్రకారం పూర్తి చేస్తే భద్రాది రాముని గుడి కూడా మునుగుతుందని దీనిపై బీజేపీ నాయకులు స్పందించాలని హితవు పలికారు. పై విషయాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు తమ ప్రభుత్వంతో మాట్లాడాలని రామచంద్రరావుకు సూచించారు. ఇవి వదిలేసి పిచ్చి ప్రేలాపనలు చేయడం వలన ఉపయోగం లేదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు శంకుస్థాపనలు నాలుగు ప్రాజెక్టుల పేరుతో చేసినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చుక్క నీరు రాకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు .సీతారామ ప్రాజెక్టు పనులకు అరవై కోట్ల నిధులు కేటాయించి కేనాల్ నిర్మించినప్పటికీ నీరు పారడం లేదనీ,పదమూడు వేల కోట్ల బడ్జెట్ను పందొమ్మిది వేల కోట్లకు పెంచి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందనీ బడ్జెట్ పెరుగుతుంది తప్ప పనుల్లో ఎలాంటి అభివృద్ధి లేదని ఆరోపించారు.

పూర్తి స్థాయిలో ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేసి భద్రాద్రి జిల్లాకు నీళ్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. లేకుంటే ఉమ్మడి జిల్లాతో పాటు,మహబూబాబాద్ జిల్లా ప్రజలను చైతన్యం చేసి ఆందోళన నిర్వహిస్తామన్నారు. అనంతరం స్థానిక సమస్యలపై వారం రోజులపాటు జిల్లాలో సిపిఎం నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రల వివరాలను సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వివరించారు. తమ అధ్యయనంలో భాగంగా వచ్చిన స్థానిక సమస్యలపై దశలవారి పోరాటాలు చేస్తామని ముందుగా జిల్లాలో ఉన్న సమస్యలను కలెక్టర్కు వివరిస్తామని తెలియజేశారు. అధికారులు ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ కారం పుల్లయ్య కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 2 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా , రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏం. రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్ సుపరీ%శీ%టెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు , ఏ.ఎస్పీ .విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏ పి పి లు,జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు,పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట అంగన్వాడి కేంద్రం వద్ద వ్యక్తి మృతి



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం వద్ద ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుడు ఒగ్గు మల్లయ్య (60), కుమారుడు దుర్గయ్య, ఉపాధి కోసం రోజువారి అమాలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మల్లయ్య ఈ నెల 1వ తేదీ ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన రేస్ గణేష్ అనే వ్యక్తి, లక్ష్మీ నరసింహ వైన్స్ సమీపంలోని అంగన్వాడి కేంద్రం వద్ద మల్లయ్య అనుమానాస్పదంగా పడుకొని ఉన్నాడని సమాచారం అందించాడని తెలిపింది. తన చిన్న కొడుకు శివకుమార్‌తో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లిన ఎల్లవ్వ, మల్లయ్య ఇప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి మృతికి గల కారణాలు తెలియకపోవడంతో, పోలీసులు చట్టపరమైన విచారణ చేపట్టాలని ఆమె కోరారు. ఈ మేరకు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఆలయంలో వసతి నిర్మాణం

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని శివాలయం ఆవరణలో గురువారం మన శివసేవకుల ఆధ్వర్యంలో దాతలు సామల్ల రాజకిరణ్-సునీత, సామల్ల రాజ్ చరణ్-మేఘన, సామల్ల రాజ్ కరణ్ ల సహకారంతో లక్ష రూపాయల వ్యయంతో భక్తుల కోసం వసతి గృహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. దూర ప్రాంత భక్తులు బస చేయడానికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా దాతల సహకారంతో వసతి గృహ నిర్మాణం చేపట్టినట్టు శివసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 2 : వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు. భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.




## గొర్రెల పంపిణీలో జరిగిన కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి

### తెలంగాణ గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్ ) జిల్లా గౌరవ సలహాదారులు మట్టి పెల్లి సైదులు

సూర్యాపేట: గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ లో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్ ) జిల్లా గౌరవ సలహాదారులు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో 1000 కోట్లకు పైన అవినీతి అక్రమాలు జరిగాయని ఈడి గుర్తించిందన్నారు. గొర్రెల మేకల పెంపకం దారులకు వెళ్ళవలసిన నిధులు ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు వెళ్లినట్టు నిర్ధారణ అయిందన్నారు. ఇటీవల ఈడి చేపట్టిన దాడులలో అనేక కీలక ఆధారాలు లభించాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా గొర్రెల పంపిణీలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ఈడి ప్రత్యేక దృష్టి పెట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అక్రమాలను వెలికి తీయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గొర్రెల వ్యాక్సిన్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా విక్రయాలు జరుగుతున్నాయని వీటిపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు దృష్టి పెట్టి ఆంధ్ర వ్యాక్సిన్ అమ్ముతున్న వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గొర్రెలు, మేకలు రోగాల బారిన పడుతున్నాయని ప్రభుత్వం వెంటనే గొర్రెల మేకలకు మందల వద్దని వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వీరబోయిన రవి, జిఎంపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, ఉపాధ్యక్షులు కంచు గట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శన వేళలు పొడిగింపు

నాగార్జున సాగర్, ఆగష్టు 2: అంతర్జాతీయ పర్యాట కేంద్రంలోన నాగార్జునసాగర్ లోని బుద్ధవనం సందర్శన వేళలను పొడిగించినట్లు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. గతంలో ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి రాత్రి 7.00.గంటల వరకు సందర్శకులను అనుమతిచ్చేవారు. సాగర్ డ్యామ్ గేట్ల ద్వారా నీటి విడుదల జరుగుతున్న సందర్భంగా పర్యాటకుల రద్దీ పెరగడంతో పర్యాటకుల సౌకర్యార్థం బుద్ధవనం సందర్శన వేళలను రాత్రి 8.00 గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు.



## నాగార్జునసాగర్ డ్యాం 18 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్న పర్యాటకుల రద్దీ

నాగార్జునసాగర్ ఆగస్టు 2 : నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్లు శనివారం సాయంత్రానికి 18 గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు 18 గేట్లు ఐదు అడుగుల ఎత్తు ఎత్తి 1,36 , 656 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం కునున్న శ్రీశైలం జలాశయం నుండి 1,84,192 క్యూసెక్కుల నీరు వస్తుంది దీంతో నాగర్జున సాగర్ జలాశయ నీటిమట్టము 585.3 0అడుగులు టీఎంసీలలో 298.305 నాగార్జునసాగర్ కుడికాలు ద్వారా 8023 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 7937 క్యూసెక్కులు ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా 29,476 క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు నీటి విడుదల జరుగుతుంది. జూలై 29న నాగార్జునసాగర్ డ్యాం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు అదేరోజు 26 గేట్ల ద్వారా నీటి విడుదలను చేశారు ఎగో నుండి వస్తున్న వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడం తోటి శనివారం 18 గేట్లను మాత్రమే ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు సెలవు దినాలు రావడం తోటి నాగార్జునసాగర్ సందర్శనకు వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతుంది నాగార్జున సాగర్ కొత్త బ్రిడ్జి వద్ద ప్రధాన జలుబుకేంద్రం వద్ద బుధవారం వద్ద అనుపు ఎత్తిపోతల జలపాతం పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల తాకిన ఎక్కువగా ఉంది.







## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం లో శ్రావణ శనివారం సందర్భంగా దేవాలయం ఛైర్మన్ దాసరి గంగాధర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి ముద్దం విక్రమ్ గౌడ్ గారు మాట్లాడుతూ శ్రావణ మాసంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పరిచాం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూజలు నిర్వహించాలని దేవాలయ సిబ్బందికి మరియు అర్చకులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మునుగోటి భరత్ శర్మ, మునుగోటి సత్యనారాయణ శర్మ,దేశరాజు సంతోష్ శర్మ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్ ,కమిటీ సభ్యులు రాయిల్ల ప్రభాకర్,ఒజ్జల రాజరెడ్డి, నోముల జ్యోతి, సందేలా గణేష్,కళ్ళేడ రాజు,సిర్ప మణిదీప్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి,కడకుంట్ల నరేష్,బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, బొమ్మకంటి నవీన్ ,బొద్దుల శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సి సి రోడ్డు పనులు ప్రారంభం



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలం గ్రామంలో కిష్టం పేట్ లో జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ గారి సహకారం తో ఐదు లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిసి రోడ్ వేసేందుకు సీసీ రోడ్డు కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మాజీ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్ మాజీ సర్పంచ్ జనా స్వరూప గోపి సిరిపురపు భారతి సత్తయ్య మాజీ ఎంపీటీసీ సాగరిక గంగాధర్ కార్యదర్శి పెండెం వేణు నాయకులుఅంజగౌడ్, హైమద్, నారాయణ,లింగం, గంగారాం, శేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్ఞం హై స్కూల్ విద్యార్థులు



రాయికల్ (వాయిస్ టుడే): జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మెట్ పెల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ లోని విజ్ఞం హై స్కూల్ విద్యార్థులు చిదుమల్ల శాన్విక అండర్ 12 గర్ల్స్ లాంగ్ జంప్ విభాగం లో ప్రథమ స్థానం, 60 మీ పరుగు లో ద్వితీయ స్థానం, గణపతి కళ్యాణ్ కృష్ణ అండర్ 12 బాయ్స్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించి జనగాం లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను విజ్ఞం హై స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రవిష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## వివేకానంద పాఠశాలలో స్కూల్ స్టూడెంట్ లీడర్ ఎన్నిక



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-02వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక వివేకానంద పాఠశాలలో స్కూల్ స్టూడెంట్ లీడర్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్, డైరెక్టర్ సుజాత, ఉమారాణి వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ గుర్రాల వేణు జన్మదిన వేడుకలు



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుర్రాల వేణు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయాన్నే మిత్రులు శ్రేయోభిలాషులు రాజకీయ పూర ప్రముఖులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపగా బర్త్ డే కేకు కటింగ్ కార్యక్రమాలు ఆలయ సందర్శనాలు జరిగాయి కాగ పాత్రికేయ బృందం ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి ఒకరు ఒకరు తినిపించుకున్నా ఆనంతరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జర్నలిస్టులు నాగిరెడ్డి రఘుపతి, సింగని శ్యాంసుందర్, మచ్చ శేఖర్, వాసం లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం

## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టిఐ కమీషనర్ నరసింహారావు



ఖమ్మం, ఆగస్టు -02 ( వాయిస్ టుడే): ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లాల్లో పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి కార్యాలయాన్ని పరిశీలించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి ల పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు.

సంతాన సాఫల్య కేంద్రాలలో జరుగుతున్న అక్రమాల గురించి ఇటీవల వార్తలు వస్తున్నాయని, సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లాలో ఎన్ని సంతాన సాఫల్య కేంద్రాలు ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, నిబంధనలు పాటిస్తున్నాయా వంటి సమాచారం ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

### - మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-02వాయిస్ టుడే: మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సుల్తానాబాద్ కమిషనర్ రమేష్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు, వాటర్ సప్లై సిబ్బందికి, బిల్ కలెక్టర్ లకు ఆర్పి లకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరి యోగక్షేమాలు చూసే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాలయంలో వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మేనేజర్ అలీమొద్దీన్, ఏఈ రాజ్ కుమార్ వార్డు ఆఫీసర్స్, వైద్య సిబ్బంది డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ సింధుజ, ఎల్టి, శ్రీనివాస్ , స్వప్న , హెచ్ విఎలెజబెత్ , ఏఎన్ఎం సరస్వతి, వినోద, మరియమ్మ,రమ,స్వప్న,రమ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

### - తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-02: సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉయ్యాల శంకరమ్మ అనారోగ్యంతో మరణించగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు బూరుగు వీరన్న గౌడ్ ను సంప్రదించగా వెంటనే స్పందించి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ కు తెలుపగా వారు దహన సంస్కారాలకు రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడ ఆపద ఉన్న, అవసరం ఉన్న అక్కడ తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఉంటాడని, ప్రతి గ్రామం లో స్థానిక నాయకుల ద్వారా గత ఆరు ఏళ్లుగా నిరుపేదలకుపెళ్లి, విద్యా, వైద్యం, క్రీడలు, నిరుపేద ప్రజలకు సహాయసహకారాలను అందిస్తున్నామని, ఎల్లపుడూ మీ సహాయం కావాలన్నా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న శ్రీను లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




కొత్తగూడెం, ఆగస్టు 2 ( వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం వారు శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. స్థానిక రైతు బజార్ పోచమ్మ తల్లి టెంపుల్ కూలీ లైన్ నందు జరుగు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుంది, ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా మీ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రస్తుతము వాడుతున్న మందులు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొని రాగలరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని చత్రపతి శివాజీ మహారాజు సేవా సంఘం కమిటీ సభ్యులు రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపిరెడ్డి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరు శివ, సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, ఠాకూర్ నారాయణ సింగ్,ఈర్ల శ్యామ్ తెలియజేసినారు.

## నాగులమల్యాల ఎస్టీ కాలనిలో ఎంపీ లాండ్ నిధులతో బోర్ వెల్



కరీంనగర్ రూరల్, ఆగస్టు 02(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం నాగులమల్యల గ్రామంలోని ఎస్టీ కాలనిలో ప్రజలు పడుతున్న నీటి ఇక్కట్లను తొలగించడానికి గ్రామ బీజేపీ కార్యకర్తల విన్నపంతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ మంజూరు చేశారు. బోర్ వెల్ మంజురుతో కాలనిలో నీటి ఇక్కట్లు తొలగిపోతాయని మంత్రికి, బీజేపీ కార్యకర్తలకు కలని వసూలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గొడిసెల రంజిత్, జవాజీ రమేష్, బోయిని మహేందర్, కట్ల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కట్ల సుమలత శ్రీనివాస్, సుద్దాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని 46.86 లక్షల మందికి అన్నదాత సుఖీభవ : యార్లగడ్డ



గన్నవరం : రైతులకు చేయూతనిచ్చేందుకు తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46.86 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులను యార్లగడ్డ విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాన్ని శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకం కింద రైతులకు రూ. 3,174.43 కోట్ల నిధులు శుక్రవారం రాష్ట్రంలోని రైతులు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రతి ఏటా మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. తొలి రెండు విడతల్లో రూ. 2వేలు చొప్పున, మూడవ విడతలో రూ. 6 వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈనెల రెండో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోను కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ చెప్పారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో దాన్యం డబ్బును రైతు ఖాతాలో జమ చేసిన సంగతి ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో దాన్యం సొమ్ము సకాలంలో ఇవ్వకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డబ్బు చెల్లించినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడ్డలి చిన్న రామారావు, గుజ్జర్లపూడి బాబురావు, గుడవల్లి నరసయ్య, ఆళ్ల గోపాలకృష్ణ, గ్రామా పార్టీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి, గంప శ్రీనివాస యాదవ్, పొలారెడ్డి శ్రీనివాస రెడ్డి, మాదు శివరాంప్రసాద్, యర్కారెడ్డి కోటిరెడ్డి, బొకినాలా తిరుపతిరావు, తాగారం కిరణ్, నెక్కటి శ్రీ దేవి, గండికోట సీతయ్య, బెజవాడ రామకృష్ణ,పరుచూరి నరేష్, పోతురాజు, కొండేటి వెంకటరత్నం, పట్టపు చంటి, జనసేన నాయకులు మండ యుగంధర్, పామర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చడంలో అలస్యం.**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి**

**సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సిపిఐ నేతలు**



కరీంనగర్, ఆగస్టు 02(వాయిస్ టుడే): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి వందేళ్ళ చరిత్ర ఉందని, దేశంలో, రాష్ట్రంలో బిజెపి పార్టీని నిలువరించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ రాష్ట్ర నాల్గవ మహాసభల వాల్ పోస్టర్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సిపిఐ సంస్థ గత నిర్మాణంలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ, మండల,జిల్లా,రాష్ట్ర మహాసభలు పూర్తిచేసుకొని జాతీయ మహాసభలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అని ఈ నేపథ్యంలో సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభలు ఈనెల19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయని, అనంతరం సెప్టెంబర్ లో పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ లో జాతీయ మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నదని దేశంలో సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతుందని,దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని ఉద్యమించిన పార్టీ సిపిఐ అని, భూమిలేని నిరుపేదలకు భూమి కావాలని, బెట్టిచాకిరి విముక్తి కోసం, రాజభరణాల రద్దు కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి లక్షలాదిమంది అమరవీరుల త్యాగాలతో కూడిన పార్టీ సిపిఐ అని అన్నారు.దేశంలో భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పరిపాలన కొనసాగిస్తూ భారత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చాలని కుట్ర పన్నుతూ దేశాన్ని హిందూ రాజ్యాంగా మార్చాలని ప్రయత్నం చేస్తుందని, దళితుల, గిరిజనుల, మైనార్టీల హక్కులను.కాలరాస్తూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలో కల్పించిన హక్కులను హరిస్తుందని,బిజెపి ప్రభుత్వ ఆగడాలను ఎండగట్టేందుకు దేశంలో ప్రజాస్వామ్య,లౌకిక శక్తులు, వామపక్షాలు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడాదిన్నర గడిచిపోయింది కానీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కొన్ని అమలు చేయడంలో వైఫల్యం కొనసాగుతుందని,ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు అర్హులకు అందడంలేదనీ, దేశ వ్యాప్తంగా ఇండియా కూటమిలో కాంగ్రెస్ తో సిపిఐ కలిసి ఉందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ గ్రామ,మండల, జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను రాష్ట్ర మహాసభలో చర్చించి కాంగ్రెస్ తో స్నేహపూర్వకంగా ఉంటూనే ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తామని,దేశంలో,రాష్ట్రంలో బిజెపిని నిలువరించేందుకు మహాసభలో చర్చించి నిర్ణయం తీసుకొనున్నామని వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు బ్రామండ్ల పెల్లి యుగేందర్,మావురపు రాజు,బోనగిరి మహేందర్,బీర్ల పద్మ, కొట్టె అంజలి పాల్గొన్నారు.



## మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**– మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

జమ్మికుంట ఆగస్టు 2 (వాయిస్ టుడే) : నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహా భాగ్యం అన్న స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందడుగు వేస్తున్నది, అందులో భాగంగానే 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పక్కన మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అయిదు జిమ్ములను మరమత్తులకు, మరియు మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ఆమోదించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అయిదు జిమ్ములకు టెండర్లు పిలిచి, వాటి పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్,ఈ ఈ శ్రీకాంత్ లతో పాటు పాల్గొన్నారు.

## బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

**సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం**

**పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**





చొప్పదండి,ఆగస్టు 02(వాయిస్ టుడే): కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిరిగా బీజేపీని చూడొద్దని మీడియాను విజప్తి చేస్తున్నా.భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.చొప్పదండి మండల కేంద్రంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం తరువాత బండి సంజయ్ మాట్లాడుతూ మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం.ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత”అని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళుతుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు.భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. పదవుల కోసం మేం ఎన్నడూ పాకులాడబోం. అంతేగానీ పార్టీ వద్దకు పోయి మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలని సొంత నిర్ణయాలను పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తాం. ఏది చెబితే అది చేస్తాం.దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా. కాంగ్రెస్,బీఆర్ఎస్ ను చూసి బీజేపీ కూడా అట్లనే అని భావిస్తున్నారమో అట్లా కాదు. బీజేపీలో సమష్టి నిర్ణయాలుంటాయి. వాటిని అమలు చేసే బాధ్యత కార్యకర్తలుగా మాపై ఉంటుంది. కమిట్ మెంట్ కలిగిన నాయకుడిగా భావిస్తాం అన్నారు.



## సమగ్ర రైతు చట్టాన్ని రూపొందించాలి

**– తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి**

హుజురాబాద్ ఆగస్టు 2 (వాయిస్ టుడే): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను రూపొందించి వాటి అమలుకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమగ్ర చట్టాలు లేకపోవడం మూలంగా రైతు అప్పుల పాలవుతూ వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామి నాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ అమలు చేయలేమని చేతులెత్తేసిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుకు అదనంగా రెండింతలు సీటు కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు శాస్త్రీయ మద్దతు ధరలు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలని, రాష్ట్రానికి యూరియా కోత విధించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

భూభారతిలో రైతు సమస్యలకు పరిష్కారం మార్గం రాష్ట్ర ప్రభుత్వమే చూపెట్టాలన్నారు. సాదా బైనమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్రమైన యూరియా కొరత ఉందని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని డిస్ట్రిబ్యూటర్లతో అధికారులు మిలాకత్ అయ్యారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో స్టాక్ పాయింట్లు తనిఖీలు నిర్వహించి జిల్లా రైతాంగానికి సరిపడే విధంగా యూరియా నిల్వలు ఉంచాలని డిమాండ్ చేశారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం సేకరించి నాలుగు నెలలు గడిచిన నేటికీ రైతుల అకౌంట్లో డబ్బులు వేయలేదని వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ యూనిట్గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వాసుదేవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూనుతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ళ పల్లి లక్ష్మి 3 వ వర్ధంతి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటుబుక్కులు ,పెన్నుల పంపిణీ

వాయిస్ టుడే ప్రతినిధి పోయినపల్లి ఆగస్టు 2: బోయిన్ పల్లి మండలం లోని నిలోజి పల్లి గ్రామానికి చెందిన తాళ్ళ పల్లి లక్ష్మీ 3 వ వర్ధంతి జ్ఞాపకార్థం నిలోజి పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులకు వారి కుమారుడు తాళ్ళ పల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో నోటు బుక్కులు,పెన్నులు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా కౌడగాని పద్మ-వెంకటేష్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 2: బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కౌడగాని పద్మ గత నాలుగు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంనకు చెందిన తెలంగాణ మహిళా శక్తి అభియాన్ మరియు ఇందిరా మహిళా ఫెలోషిప్ ప్రోగ్రాంలో 9 నెలల పాటు ఇంటర్న్షిప్ చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లావేరు గారు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు తెలంగాణ ఇంచార్జ్ మహమ్మద్ ఖలీద్, ఇందిరా ఫెలో షిప్ కోఆర్డినేటర్ సల్ల సౌజన్య, శివ లాల్ లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కౌడగాని పద్మా వెంకటేష్ ను నియమించారు. ఈ సందర్భంగా కౌడగాని పద్మ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే అనునిత్యం మా కుటుంబంనకు అండగా నిలుస్తున్న చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడికి సన్మానం

కరీంనగర్, ఆగస్టు 02(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులు అయిన కనకం అమర్ బాబు పటేల్ ను వారి నివాసంలో మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముప్పిడి సునీల్ పటేల్ ఆధ్వర్యంలో శాలువ తో సన్మానించి జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు దిండిగాల రమేష్ పటేల్,గౌరవ సలహా దారులు జొన్నగడ్డల అశోక్ కుమార్ పటేల్, గుర్రాల వెంకటరమణ పటేల్,బిల్డింగ్ నిర్మాణ భాద్యులు పల్లె రాంచంద్రం పటేల్, కోశాధికారి ఎన్నం దేవేందర్ పటేల్, దామర కొండ సంతోష్ పటేల్ పాల్గొన్నారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ



**పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాఖిలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పసుపు కుంకుమ అందజేత**

**అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్**

కరీంనగర్, ఆగస్టు 02(వాయిస్ టుడే): మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో పోస్టర్ విడుదల చేసారు.అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీలతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు.మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా, సమాజంలో అనుబంధాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు.అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు.కలకాలం నిలిచిపోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్య క్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పుప్పా ల రఘు, సొల్లు అజయ్ వర్మ,వరాల జ్యోతి, బండా రు గాయత్రి, మాసం గణేష్,తాడూరి కిరణ్ రెడ్డి, బామం డ్ల రాజు,మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిధుల గోల్ మాల్

**అవినీతికి అక్రమాలకు అడ్డాగా మారిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ –**

**"కలెక్షన్ కింగ్స్"గా టౌన్ ప్లానింగ్ అధికారులు**

**మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ ఆరోపణలు**



కరీంనగర్, ఆగస్టు 02(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ గారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ధార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని ఎల్ఆర్ఎస్ నిధుల దుర్వినియోగం, అధికారుల అవినీతి పై ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా రాష్ట్ర ప్రజలను , కరీంనగర్ ప్రజలను మోసం చేసి డబ్బు వసూళ్లకు కుట్రలకు పాల్పడుతుందని సర్ధార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు కరీంనగర్ జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ కు దాదాపుగా 39వేలకు పైగా దరఖాస్తు చేసుకున్నారనీ, దీంట్లో 24వేల మందికి మున్సిపల్ అధికారులు ఫీజు లు చెల్లించాలని నోటీసులు పంపించారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 8వేలకు పైగా ఫీజులు చెల్లిస్తే కేవలం 4వేల దరఖాస్తులకు మాత్రమే ప్రోసిడింగ్ పత్రాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటిదాకా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఎల్ ఆర్ ఎస్ కు ప్రజలు 40 కోట్ల 69 లక్షలు రూపాయలు అందించారని, కానీ చెల్లించిన నిధులు మున్సిపల్ కార్పొరేషన్ అకౌంట్లో జమ చేయలేదని సర్ధార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. కరీంనగర్ నగర ప్రజలు రాత్రి పగలు ఎంతో కష్టపడిన సొమ్మును ఎల్ ఆర్ ఎస్ కు చెల్లిస్తే మున్సిపల్ కార్పొరేషన్ లో కాకుండా రాష్ట్ర ప్రభుత్వ అకౌంట్లో నిధులు మళ్లించడం ఏమిటని ధ్వజమెత్తారు .కరీంనగర్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఎన్నోసార్లు కలిసి జిల్లాలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై, నిధుల మళ్లింపు పై ఫిర్యాదులు చేసినా కేసులు పెట్టిన కూడా ఇప్పటికీ పట్టించుకోలేదని సర్ధార్ రవీందర్ సింగ్ వాపోయారు.జిల్లా అధికారులు అనుమతి లేకుండా, ఏ జీవో ప్రకారం కరీంనగర్ ప్రజలు నగర అభివృద్ధి కోసం చెల్లించిన డబ్బులు హైదరాబాద్ కు ఎలా తరలించారో చెప్పాలని ప్రశ్నించారు.కరీంనగర్ ప్రజలు ఎల్ ఆర్ ఎస్ కు చెల్లించిన డబ్బులు వెంటనే వాళ్ళ డివిజన్లు అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాలని సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా అధికారులు నగర ప్రజల డబ్బును దోచుకోవాలని కొత్తగా ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్ పొందాలంటే, ఇరిగేషన్ పర్మిషన్ తీసుకురావాలని ఆంక్షలు విధిస్తున్నారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ అనుమతికి కరీంనగర్ నగర ప్రజలకు సంబంధం ఏమిటని, కేవలం ప్రజలను ఇబ్బంది పెట్టాలని అధికారులు కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని అన్నారు.ఇదే కాకుండా ఇరిగేషన్ శాఖతో పాటు రెవెన్యూ శాఖలో కూడా అనుమతి పొందాలని నగర ప్రజలకు చెప్పడం ఏమిటని , కరీంనగర్ నగర ప్రజల డబ్బులను దో చుకోవాలనీ ఉద్దేశంతోనే దిక్కుమాలిన అనుమతులు ప్రవేశపెడుతున్నారని ఆరోపించారు. బహిరంగంగా ఇరిగేషన్ శాఖ,రెవెన్యూ శాఖల అనుమతుల కోసం10-20వేల రూపాయల పైగా అధికారులు వసూళ్లు పాల్పడుతున్న ఇంత పెద్ద అవినీతి జరుగుతుంటే కనీసం ఏ ఒక్కరు కూడా నోరు మెదపడం లేదని నగర ప్రజలపై కనీస బాధ్యత లేదని సర్ధార్ రవీందర్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలో ఎక్కడైనా ఇరిగేషన్ శాఖ పర్మిషన్ తీసుకోవాలని పేర్కొన్నారా అని మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ అధికారులను సూటిగా ప్రశ్నించారు.జిల్లాలోని టౌన్ ప్లానింగ్ అధికారులు "కలెక్షన్ కింగ్స్"గా మారారని తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండకుండా హోటలల్లో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో కేవలం "షార్ట్ ఫాల్ " అనుమతికి కూడా వసూళ్లు చేస్తున్నారని , ఏ చిన్న పనికి అయినా ప్రతి ఒక్క అధికారి అవినీతికి పాల్పడుతున్న కూడా కనీస చర్యలు తీసుకోవడం లేదని మాజీ మేయర్ ,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ వాపోయారు. భారీ మొత్తంలో డబ్బులు దోచుకుని ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే జిల్లాలోని ఐఏఎస్ అధికారులు ఏం చేస్తున్నారని, అవినీతిని అరికట్టాల్సింది పోయి కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదని ప్రజలకు మీపై నమ్మకం లేకుండా పోతుందని సర్ధార్ రవీందర్ సింగ్ అన్నారు. వర్షాకాలంలో పురాణ ఇండ్లకు కూలగొడతామని నోటీసులు ఇచ్చి , ప్రజలతో బీరాలు మాట్లాడుకుంటున్నారని మరో కొత్త డ్రామాకు అధికారులు శ్రీకారం చుట్టారని మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ ఎద్దేవా చేశారు. స్వయంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సంతకాలతో ఇచ్చిన నోటీసులపై అధికారులు ప్రజలతో అవినీతి బేరాలకు పాల్పడుతున్న కూడా పట్టింపు లేదా అని ప్రశ్నించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమాలపై త్వరలోనే ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని, రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ అవినీతి నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదామని సర్ధార్ రవీందర్ సింగ్ హెచ్చరించారు.కరీంనగర్ జిల్లాలో నిధుల పట్ల గోల్మాల్ జరుగుతున్న కూడా ఏ ఒక్క మంత్రి అయినా నగర ప్రజల కష్టాలనుగాని అవినీతిపై గానీ రివ్యూ మీటింగ్ కూడా నిర్వహించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.ఎల్ ఆర్ ఎస్ నిధులు కేవలం కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసమే ఉపయోగించాలని, నగరంలో జరుగుతున్న అవినీతిపై విజిలెన్స్ ఏసీబీ విచారణ చేపట్టాలని సర్ధార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్ధార్ రవీందర్ సింగ్ ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా నగర పాలక సంస్థలో అనుమతులకు, కార్యకలాపాలకు స్వయంగా పర్యవేక్షించాలని అవినీతి అక్రమాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.షఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు

**బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్, ఆగస్టు 02(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ స్థానిక సంస్థల్లో , విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిసి కులాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటివరకు అన్యాయం చేసింది కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలే అని విమర్శించారు. బీసీల పట్ల ఇన్నేళ్లుగా అణచివేత వ్యవహరిస్తూ రెండు పార్టీలైన బిజెపి కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో, ఉన్నత విద్యలో,ఉద్యోగాల్లో ఇప్పటికీ బీసీలకు అన్యాయం జరుగుతున్న కూడ అధికారంలో ఉన్న పార్టీలు కనీస బాధ్యత లేకుండా వ్యవహరించారని వాపోయారు. గతంలో కాకా కాలేల్కర్ కమిషన్, అధికారికంగా మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ నివేదికను బహిర్గతం చేయని నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు.మొరార్జీ దేశాయ్ ప్రభుత్వ హయాంలో కూడా 50 శాతానికి పైగా ఉన్న బీసీ బిడ్డలకు 40 నియమాలతో కూడిన నివేదికను అణచివేసి , ఎక్కడ బిసి బిడ్డలు రాజకీయాల్లోనూ విద్య ఉద్యోగాల్లోనూ ఉన్నత స్థాయికి ఎదుగుతారని కక్షతో మండల్ కమిషన్ నివేదికను అమలు కాకుండా చేశారని గుర్తు చేశారు.ఎందరో బీసీ మహనీయులు మండల్ కమిషన్ అమలుకు అనేక పోరాటాలు చేస్తే భారతీయ జనతా పార్టీ అడ్డుకొని మండల్ ఉద్యమానికి బదులుగా కమాండల్ ఉద్యమానికి తెరలేపి బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయాన్ని గురిచేసిన చరిత్ర భారతీయ జనతా పార్టీదని ధ్వజమెత్తారు.ఇన్నేళ్లుగా బీసీల పట్ల పోరాటం చేస్తుప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం కుమ్మక్కై చోటే బాయ్ - బడే భాయ్ గా రేవంత్ రెడ్డి - మోదీ బీసీ రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లిన బీసీ రిజర్వేషన్ల ప్రస్తావన చేయలేదని రేవంత్ రెడ్డి మూడు రోజులు కాదు డిల్లీలో మూడు నెలలైన డిల్లీలోనే ఉండి పోరాడి బీసీ బిల్లుకు ఉద్యమించాలని కోరారు.తమిళనాడు రాష్ట్రంలో బీసీల కోసం 3 నెలలుగా జయలలిత పోరాటం చేశారని నేటితో 50 సార్లు డిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి మాత్రం బీసీ బిల్లుకు కృషి చేయలేదని మండిపడ్డారు.బీసీ బిడ్డల కోసం ఎమ్మెల్సీ కవిత ఉక్కు గుండెతో పోరాట పటిమ నింపుకొని 72 గంటల నిరాహార దీక్షకు పునాది వేయడం హర్షణీయం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు జరిగి ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిరహార దీక్షకు చేపడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. యుపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధమయ్యారునీ ,ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల పాటు దీక్ష చేయనున్నట్లు ఆమె బీసీ బిడ్డల కోసం ప్రకటించారని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఉన్న బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీల తీరును ఆమె తప్పుబట్టారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా రావాలని ఆమె చేసే పోరాటానికి బిసి కులాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కనకయ్య, శ్రీనివాస్, కలర్ సత్తన్న, తూల భాస్కర్ రావు, పర్శరం గౌడ్, అనీల్ యాదవ్, పుదరి రాజేశ్వరి గౌడ్, శివరాణి, సంధ్యారాణి, మేకల అంజనేయులు, రత్నాకర్,రాజీ పాల్గొన్నారు



## దేశాయిపల్లిలో రేషన్ కార్డుల పంపిణీ

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 2: తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న పేదలకు రేషన్ కార్డు పంపిణి నీ దేశాయిపల్లి లో ఏ ఎం సి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదాలకు అందజేశారు.కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేసినప్పుడు ఆయన తెలిపారు.



## కరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులు పై చర్యలు తీసుకోండి

### ఓల్డ్ గ్రామ పంచాయితీ పేరు మీద నిర్మాణం అనామతులు ఇచ్చిన వారిపై కేసులు పెట్టండి

కరీంనగర్, ఆగస్టు 02(వాయిస్ టుడే): విలీనమైన గ్రామ పంచాయితీల్లో ఖాళీ జాగలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆడిసనల్ కమీషనర్ కు వినతిపత్రం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఏఐఎఫ్ బి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి తేజ్ దీప్ రెడ్డి,బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన రేకుర్తి, తీగలాగుత్తపల్లి, ఆరెపల్లి, అల్గునూర్, సదాశివపల్లి, పద్మనగర్ వాళ్ళంపాడ్ తదితర గ్రామాలల్లో ప్రభుత్వ భూములు,చెరువు శిఖం భూములల్లో ఓల్డ్ గ్రామ పంచాయితీ పేరుతో నిర్మాణం అనుమతులు తీసుకున్న వారికీ ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులపై ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఇంటి నెంబర్ కోసం సెల్ఫ్ అసెస్ మెంట్ కింద దరఖాస్తు పెట్టితే ఎలాంటి ఎంక్వైరీ చేయకుండా ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులను పక్కకు పెట్టడం సరైంది కాదని విమర్శించారు.రేకుర్తిలో 1002 ఇంటి నెంబర్లు అక్రమంగా ఇచ్చారని పత్రికల్లో వస్తుంది మరి అక్రమంగా ఇచ్చిన అధికారుల గురించి ఎందుకు చర్యలు తీసుకోవద్దని ప్రశ్నించారు. నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల ఓల్డ్ గ్రామ పంచాయితీ బుక్ లు ఎక్కడివి, వాటిమీద సంతకాలు ఎవ్వరు పెట్టారు,రబ్బర్ స్టాంపు ఎక్కడివి అనేది ఎంక్వైరీ చేయాలనీ డిమాండ్ చేసారు.ఇంటి నెంబర్ లు రద్దు చేస్తే చాలా మంది పేదలు, అమాయకులు నష్టపోతారని గుర్తుచేసారు.అక్రమ పద్ధతిలో ఇచ్చిన ఇంటి నెంబర్ లపై సమగ్ర విచారణ చేయాలనీ డిమాండ్ చేశారు. ఇందులో పేదలు అమాయకులు నష్టపోతే మాత్రం అల్ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి ప్రశాంత్ కుమార్,బద్రి నేత, విద్యార్థి సంగం రాష్ట్ర కన్వీనర్ జావిద్,జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఇంటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 2: చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసరం బోయినపల్లి మండలం కోదురుపాక గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులు సింగిరెడ్డి మల్లవ్వ కు నలభై ఎనిమిది వేల రూపాయల (48000) చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి నాగుల వంశి అందజేశారు.

## ఘనంగా జంగా దంపతుల పెళ్లిరోజు వేడుకలు



కాజీపేట, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర సీడ్ ఆయిల్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నగరంలో ఘనంగా నిర్వహించారు. పెళ్లిరోజు సందర్భంగా కార్యకర్తలతో కలిసి రాఘవ రెడ్డి దంపతులు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జంగా రాఘవ రెడ్డి దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.